# సివిల్ సప్లైలో..
# శ్రీకృష్ణని లీలలు..

## అవినీతికి కేరాఫ్‌గా మారిన ప్రభుత్వ అధికారి

- మామూళ్ల మత్తులో అక్రమార్కులకు వంత పాడుతున్న వైనం
- సార్ నిర్వాకంతో యథేచ్ఛగా పేదల బియ్యం పక్కదారి
- ఇష్టానుసారంగా దండుకుంటున్న రేషన్ షాపు డీలర్లు
- పైసలు ముట్టజెబితే నచ్చిన వారికి రేషన్ షాపుల కేటాయింపు
- ఉన్నతాధికారుల దృష్టి సారించాలని సామాన్యుల వేడుకోలు..



రామవరం షాపు



**కొత్తగూడెం, మే07(కెరటం ప్రతినిధి)**

ఆయనో ప్రభుత్వ ఉద్యోగి.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రూ.1కే కిలో బియ్యం పథకం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యతల్లో ఉన్న ఆయన.. అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్లకు వంత పాడుతూ వారితో చేతులు కలిపి పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పైసలు ముట్టజెబితే నచ్చిన వారికి రేషన్ షాపులు కేటాయిస్తూ.. డీలర్లలతో కుమ్మక్కై ఇష్టానుసారంగా షాపులను నడిపిస్తూ.. సార్ కనుసన్నల్లోనే పేదల బియ్యాన్ని.. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న అభియోగాలు బలంగా వినిపిస్తున్నాయి. రేషన్ డీలర్ల దందాలో ఆయన పాత్ర కీలకంగా ఉంటోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

### అవినీతికి అడ్డాగా రామవరం రేషన్ షాపు..

గతంలో కొత్తగూడెం పట్టణంలోని రామవరం షాపు నెం.3031020, చుంచుపల్లి మండలంలోని త్రీ ఇంక్లైన్ షాపు నెం.3024003 రేషన్ షాపులకు రెండుసార్లు రేషన్ బియ్యం సరఫరా జరిగిన ఘటనలో ఈ రెండు షాపులతో పాటు లారీ, స్టాక్‌ను సీజ్ చేశారు. అనంతరం రేషన్ డీలర్లపై 6(ఏ) కేసు నమోదు చేశారు. అయితే రామవరం షాపునకు సంబంధించి డీలర్ నూనావత్ వెంకటేశ్వర్లుకు ఈ కేసులో కేవలం చలాన్‌తో సరిపెట్టి తిరిగి అనుమతులు ఇచ్చారు. చలాన్ చెల్లిస్తే తిరిగి పర్మీషన్ ఇస్తారని భావించారే ఏమో కానీ.. మళ్లీ అవినీతికి తెరతీశారు సదరు డీలర్. తాజాగా రామవరంలోని రేషన్ షాపు నంబరు-20లో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి తనిఖీ చేయగా స్టాక్‌లో 18 క్వింటాళ్ల 80 కేజీల బియ్యం తక్కువగా ఉన్నాయని నిర్ధారణ కావడంతో పౌర సరఫరాల చట్టం 6(ఎ) కింద కేసు నమోదు చేసి షాపును సీజ్ చేశారు. అధికారికంగా ఈ షాపు నూనావత్ వెంకటేశ్వర్లు పేరు మీద ఉన్నా నడిపేది మాత్రం త్రీ ఇంక్లైన్ రేషన్ షాపు డీలర్ అన్న వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో షాపునకు సంబంధించిన స్టాక్ వివరాలను ఈ డీలర్ వచ్చి అధికారులకు చూపించడం అందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఆయన నిర్వాకం మూలంగానే ఈ షాపు అవినీతికి అడ్డాగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఆ డీలర్‌కే తిరిగి ఇన్‌చార్జి బాధ్యతలు..

గతంలో కొత్తగూడెం పట్టణంలోని రామవరం షాపు నెం.3031020 రేషన్ షాపు సీజ్ అయినప్పుడు పట్టణ పరిధిలోని షాపు నెం.3031017 రేషన్ డీలర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సారి మాత్రం ఈ షాపునకు సంబంధించిన ఇన్‌చార్జి బాధ్యతలు కొత్తగూడెం పట్టణ పరిధిలో కాకుండా చుంచుపల్లి మండలం త్రీ ఇన్‌క్లైన్ ప్రాంతానికి చెందిన షాపు నెం.3కు చెందిన డీలర్‌కు అప్పగించినట్టు సమాచారం. అనధికారికంగా ఈ షాపు నడుపుతున్న సదరు డీలర్‌కు తిరిగి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం వెనుక రూ.వేలల్లో సదరు సివిల్ సప్లై అధికారికి ముట్టినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాదు కొత్తగూడెం పట్టణ పరిధిలోని అనేక రేషన్ షాపుల్లో జరిగే అక్రమాలకు సదరు అధికారికి రూ.వేలల్లో ముడుతున్నట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై సివిల్ సప్లై డీటీని వివరణ కోరగా, షాపు నడిపేందుకు కొత్తగూడెం పట్టణంలోని ఏ డీలర్ ముందుకు రాకపోవడంతో త్రీ ఇన్‌క్లైన్ డీలర్‌కు బాధ్యతలు అప్పగించామని సమాధానం ఇవ్వడం కొసమెరుపు. ఈ విషయమై కొత్తగూడెం పట్టణ తహసీల్దార్‌ను అడగ్గా.. దీనిపై విచారణ చేసి కొత్తగూడెం పట్టణంలోని డీలర్‌కు బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వైటథాన్ రన్ టీ-షర్ట్ ను ఆవిష్కరించిన వివిఎస్ లక్ష్మణ్

**హైదరాబాద్, మే07(కెరటం ప్రతినిధి)**

ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌విపిఇఐ) నిర్వహిస్తున్న వైటథాన్ రన్ 2023 ఐదవ ఎడిషన్ కోసం టీ-షర్ట్ మరియు పతకాన్ని జాతీయ క్రికెట్ అకాడమీ, ప్రధాన కోచ్, వివిఎస్ లక్ష్మణ్ ఆవిష్కరించారు. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా హైదరాబాద్ రన్నర్స్ ఈ రన్‌కు మద్దతు అందిస్తున్నది. వైటథాన్ రన్ యొక్క ఐదవ ఎడిషన్ 2023 మే 21 ఆదివారం, హైదరాబాద్ యూనివర్సిటీ క్యాంపస్, హైదరాబాద్‌లో నిర్వహించబడుతుంది. రన్‌లో 10కె (టైమ్డ్ రన్), 5కె (టైమ్డ్ రన్), 5కె (ఫన్ రన్) మరియు 3కె (ఫన్ రన్) అనే నాలుగు విభాగాలు ఉన్నాయి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ మద్దతు ఇస్తున్న ఎన్ఎమ్‌డిసి హైదరాబాద్ మారథాన్ 2023కు వైటాథాన్ ఒక క్వాలిఫైయర్ రన్‌గా ఉండనున్నది.

2018లో వైటథాన్ ప్రారంభించబడింది, ఇది పిల్లలలో ప్రాణాంతకమైన కంటి క్యాన్సర్ అయిన రెటినోబ్లాస్టోమా యొక్క ముందస్తు రోగనిర్ధారణ మరియు చికిత్స పట్ల అవగాహను మరియు నిధులను పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించే ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఒక మంచి లక్ష్యంతో ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమం. రెటినోబ్లాస్టోమా యొక్క అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటి పిల్లల కంటిలో వైట్ రిఫ్లెక్స్ (వైట్ గ్లో) ఏర్పడడం. పిల్లల కంటిలో 'వైట్ రిఫ్లెక్స్'ను గుర్తించినట్లయితే, అది కంటి క్యాన్సర్‌కు సంకేతమని, దీనికి తక్షణ వైద్య జోక్యం అవసరమని ప్రజలలో అవగాహన కల్పించడమే ఎల్‌విపిఇఐ ఈ రన్‌ను నిర్వహిస్తున్న ముఖ్యోద్దేశ్యం.




ఈ సందర్భంగా వివిఎస్ లక్ష్మణ్ మాట్లాడుతూ... ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కి వచ్చినప్పుడల్లా అత్యుత్తమమైనది ఎలా సాధించాలో గుర్తుచేస్తుంది. రమేష్ ప్రసాద్ గారు మరియు వారి తండ్రి గారు ఈ సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు, ఆపైన డాక్టర్ జిఎన్ రావు గారు మరియు ఆయన బృందం యొక్క బలమైన అభిరుచి మరియు ఉత్సాహంతో పాటు అదే సమయంలో సంరక్షణ అనేది కంటి సంరక్షణకు మించి ఈ ఇనిస్టిట్యూట్‌ను బహుశా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండేలా చేసింది. వీరు అసంఖ్యాకమైన వ్యక్తుల జీవితాలను స్పృశించిన విధానం, స్ఫూర్తిదాయకం. క్రికెట్ ఆటలో ఎల్లప్పుడూ దేశానికి ప్రాతినిధ్యం వహించాలని మరియు దేశానికి ప్రశంసలు తీసుకురావాలని కోరుకునే క్రీడాకారుడిగా, ఎల్లప్పుడూ శ్రేష్టతను సాధించడానికి కృషి చేస్తాము, అది తదుపరి కాల వ్యవధిలో సాధించబడుతుంది, మీరు నిలకడను కొనసాగిస్తే, తదుపరి సంవత్సరాలలో ఉత్తమ ఫలితాలను అందించగలుగుతారు, దాదాపు 37 సంవత్సరాలుగా ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఇదే కొనసాగిస్తున్నది, ఆ కల ఇప్పటికీ కొనసాగుతున్నది, అదే జీవిత సౌందర్యం. విజయవంతమైన వ్యక్తులు మరియు సంస్థలు ఒక కలను కని, ఆ కలను సాధించాక, మరొక కల కలిగి ఉంటారు. వారు అనేక మంది వ్యక్తుల జీవితాలను స్పృశించారు. వారు దానిని కొనసాగిస్తున్నారు, ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌ది అటువంటి చొరవ. 2018లో నేను దీనితో మమేకమయ్యాను మరియు నేను దీనితో కొనసాగడానికి ఏకైక కారణం డాక్టర్ స్వాతి కలికి మరియు ఆమె బృందం. కంటి క్యాన్సర్‌ను నయం చేయవచ్చు, చికిత్స చేయవచ్చని తల్లిదండ్రులందరికీ అవగాహనను వ్యాప్తి చేయడంలో మరియు సందేశాన్ని వ్యాప్తి చేయడంలో వారికి ఉన్న అభిరుచి. రెటినోబ్లాస్టోమా యొక్క ఈ సమస్యను పరిష్కరించడంలో సరైన సమయంలో చర్య తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ భయంకరమైన కంటి క్యాన్సర్ మన దేశంలో ఏ చిన్నారికి రాకుండా చూసుకోవాలనుకుంటున్నాం. వైటథాన్ రన్ యొక్క ఐదవ ఎడిషన్ గొప్ప విజయాన్ని సాధిస్తుందని మరియు 2030 నాటికి మనం ఈ భయంకరమైన క్యాన్సర్‌ని దశలవారీగా నిర్మూలించగలమని నేను విశ్వసిస్తున్నాను. మనము దానిని సాధించగలమని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను, ఆ కలను సాధించడానికి మీలో ప్రతి ఒక్కరి మద్దతు చాలా ముఖ్యం. ఈ రన్ అనేది కేవలం అవగాహనను కల్పించడం మాత్రమే కాకుండా నిధుల సేకరణ గురించి కూడా, చికిత్స ఖరీదైనది, అయితే ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ చాలా సంవత్సరాలుగా చేస్తున్నది ఏమిటంటే, పిల్లలు లేదా తల్లిదండ్రులు చికిత్సను భరించలేనప్పటికీ. వ్యాధిని అధిగమించడానికి రోగికి చికిత్సతో ఇనిస్టిట్యూట్ సహాయ పడుతున్నది. కాబట్టి దాతలు లేకుండా దీనిని చేయడం సాధ్యం కాదు, కాబట్టి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలి, ఎందుకంటే అంతిమంగా ఎంత ఎక్కువ ఇస్తే, జీవితం అంత సంతృప్తికరంగా ఉంటుంది, అదే దాతృత్వం యొక్క గొప్పదనం.